ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

- అధికార యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలి
- రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి

నస్పూర్: మంచిర్యాల నుంచి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్/నస్పూర్, జూలై 9 : ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, అర్హులందరికీ అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్లు, అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనమహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పనులు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, ధరణి నిర్వహణ, ఉద్యోగుల సాధారణ బదిలీలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు శిక్షణ, బ్యాంకు లింకేజీ రుణాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని, ప్రతి విద్యార్థికీ యూనిఫాం అందించాలన్నారు. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం, మహిళా శక్తి పథకం, ప్రజా పాలన, ధరణి అర్జీల పరిష్కారం, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం, సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటాన్నమని తెలిపారు. ఉద్యోగుల సాధారణ బదిలీలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, డీఎఫ్‌వో నీరజ్ కుమార్, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ ఆర్డీవోలు లోకేశ్వర రావు, కాసబోయిన సురేశ్, డీఈవో అశోక్, డీఆర్డీవో సురేందర్, డీఎంహెచ్‌వో తుకారాం, డీపీవో భిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంచిర్యాల కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ మోతీలాల్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవంలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తున్నామని, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేవంలో డీఎఫ్‌వో శివ్ ఆశిష్‌సింగ్, డీఆర్డీవో కిషన్, డీఎంహెచ్‌వో అనిత, డీపీవో వెంకటేశ్వర్‌రావు, డీఈవో యాదయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్: వీసీలో పాల్గొన్న ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు

గొల్లగూడెం నుంచి కంకలోర్రే దారిలో రోడ్డు నిర్మించాలి

రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తున్న సీపీఎం నాయకులు

కాసిపేట, జూలై 9 : మల్కేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం నుంచి కంకలోర్రే వెళ్లే దారిలో ప్రజలు నడవకుండా కొద్దిపాటి వర్షంతోనే బురుద, నీళ్లమడుగుతో అసౌకర్యంగా మారిపోతుందని వెంటనే రోడ్డు నిర్మించాలని సీపీఎం మండల నాయకులు సిడాం జంగుబాయి డిమాండ్ చేశారు. మంగళవారం రోడ్డును పరిశీలించారు. ఎమ్మెల్యే, అధికారులు స్పందించి రోడ్డు వేయించే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మా పంటను నాశనం చేసిండ్రు..

- భూమి కబ్జా చేయాలని చూస్తుండ్రు
- భీమారం పోలీస్ స్టేషన్ మద్దికల్ రైతుల ఫిర్యాదు
- నిందితుడు నాగరాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

భీమారం, జూలై 9 : తమ భూమి కబ్జాకు యత్నిస్తున్న వారిపై, పత్తి పంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పోలీసులు, అధికారులను భీమారం మండలంలోని మద్దికల్ శివారు ప్రాంత రైతులు వేడుకున్నారు. మంగళవారం భీమారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి వారు ఆవేదన వ్యక్తం చేశారు. మద్దికల్ శివారు ప్రాంతంలోని సర్వే నంబర్ 727, 728, 729, 730, 731, 732, 757, 758లో 37 ఎకరాలు పత్తి పంటను సాగు చేసుకోగా ఆంధ్ర నాగరాజు అలియాస్ కట్ట నాగరాజు పది ట్రాక్టర్లతో రెండు రోజుల క్రితం అర్ధరాత్రి పత్తి పంటను ధ్వంసం చేశాడని, దాదాపు రూ.6 లక్షలు నష్టం జరిగిందని రైతులు వాపోయారు. 1981, 1982 పహాణీలో మా తాతల పేర్లు సైతం ఉన్నాయని, ధరణి పాస్ పుస్తకాలు లేవని తెలుసుకున్న భీమారం గ్రామానికి చెందిన చెరుకు సరోత్తమరెడ్డి, సిరిపురం శ్రీనివాస్, గండ్ర శరత్ చంద్రరావు, పురేళ్ల స్వామి, కట్ట నాగరాజు, బండారి రాంప్రసాద్, నల్లాల రాజలింగు కలిసి పాత పట్టాదారులైన సీతారాం మగ్గీరాం కుటుంబ సభ్యులతో కలిసి వీళ్లపై అక్రమ పట్టా మార్చిడి చేసుకున్నారని ఆరోపించారు. అప్పటి నుంచి కట్ట నాగరాజు ఆయన అనుచరులు దళిత రైతులమైన తమను బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. కట్ట నాగరాజు తమను కులం పేరుతో దూషించాడని ఆరోపిస్తూ పోలీస్‌స్టేషన్‌లో రైతులతో పాటు దుర్గం రాములు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నాగరాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాములు తెలిపారు. దీనిపై కట్టనాగరాజు ను వివరణ కోరగా తాము ఆ భూమిలోకి పోలేదని, ఆ పత్తిని చెడగొట్టలేదని చెప్పాడు.

మాట్లాడుతున్న మద్దికల్ శివారు బాధిత రైతులు

బొగ్గు బ్లాకుల వేలం నిలిపివేయాలి

రెబ్బెన : రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

రెబ్బెన, జూలై 9: బొగ్గు బ్లాకుల వేలం నిలిపివేసి సింగరేణి సంస్థకు ఇవ్వాలని ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి కోరారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో కోల్ బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మంగళవారం రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖైర్‌గూడ ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, కాంట్రాక్టు కార్మిక సంఘం కార్యదర్శి చల్లూరి అశోక్, సహాయ కార్యదర్శి సాగర్‌గౌడ్, గోలేటి సీహెచ్‌పీ ఫిట్ కార్యదర్శి రామయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులు జగ్గయ్య, ఆనంద్, నాయకులు శ్రీధర్, కందుల మల్లేశ్, రఘునాథ్‌రెడ్డి, అశోక్, పుట్ట శ్రీను, గజ్జల రాజయ్య, అమర్‌సింగ్, వసీం, ఇంతియాజ్, జహంగీర్, అన్వేశ్, శ్రీను, రవి, వంశీ, మాధవరెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, జూలై 9 : రాష్ట్రంలోని బొగ్గు గనుల వేలాన్ని, బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు అధ్యక్షుడు వీ సీతారామయ్య సంఘీభావం తెలిపారు. అనంతరం ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు ముస్కె సమ్మయ్య, బ్రాంచి కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదాతో కలిసి మాట్లాడారు. గనుల వేలాన్ని నిలపి వేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి కోరడం జరిగిందన్నారు. తెలంగాణ సింగరేణి గనులను సంస్థకే అప్పగించాలని, బీజేపీ సింగరేణి ప్రాంత గనులను వేలం, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, సీపీఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, ఏరియా కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, ఫిట్ కార్యదర్శులు రాంచందర్, నర్సింగరావు, తిరుపతి, సత్తిరెడ్డి, జీపీ రావు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ : నిరాహార దీక్ష చేస్తున్న నాయకులతో అధ్యక్షుడు సీతారామయ్య

డాగ్‌స్క్వాడ్ 'చీత' మృతి


డాగ్ స్క్వాడ్ చీత (ఫైల్)

జన్నారం, జూలై 9 : డివిజన్‌లోని జన్నారం రేంజ్ పరిధిలో గల డాగ్ స్క్వాడ్‌కు చెందిన జర్మన్ షెఫర్డ్ చీత(కుక్క) గుండెపోటుతో మృతి చెందినట్లు ఇన్‌చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావు తెలిపారు. ఈ చీతా 2018 డిసెంబర్ 15న గ్వాలియర్, మధ్యప్రదేశ్‌లో శిక్షణ పూర్తి చేసుకొని డివిజన్‌కు వచ్చింది. సుమారు 7 ఏళ్లలో 16 కేసులను ఛేదించడంలో సహాయ పడిందని, వన్యప్రాణుల వేట కేసులతో పాటుగా ఇతర కలప కేసులను ఛేదించిన చీతా మృతి చెందడం అటవీ శాఖకు తీరని లోటు అని పేర్కొన్నారు.

ఆర్కే 7గనిపై సేఫ్టీ కమిటీ సమావేశం

శ్రీరాంపూర్, జూలై 9: శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 7గనిపై మంగళవారం సేఫ్టీ కమిటీ సమావేశం జరిగింది. గని మేనేజర్ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేఫ్టీ సమావేశంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్‌రావు, ఏజెంట్ రాముడు పాల్గొని మాట్లాడారు. గనిలో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గని సేఫ్టీ ఆఫీసర్ రవిశంకర్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి రవీందర్, సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

వాంకిడి, జూలై 9 : వైద్య సిబ్బంది విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. మంగళవారం వాంకిడిలోని దవాఖానను అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి తనిఖీ చేశారు. రికార్డులు, వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి సౌకర్యాలపై ఆరాతీశారు. దవాఖానాలో అవసరమైన ముందులు సమకూర్చాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాల న సేవా కేంద్రాన్ని సందర్శించారు. వచ్చిన దరఖాస్తులు, రికార్డులను పరిశీలించారు. నర్సరీ సందర్శించి మొక్కల సంరక్షణ కోసం తీసుకుంటున్నా జాగ్రత్తలపై ఆరా తీశారు. అంతకుముందు గోయోగాం గ్రామంలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను డీఈవో అశోక్‌తో కలిసి పర్యవేక్షించారు. పాఠశాలల్లో పెండింగ్ ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంట సాగులో మెలకువలు అందించేందుకు రైతు నేస్తం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 9 : పంట సాగులో ఎదురయ్యే సమస్యలు అధిగమించడంతో పాటు అధిక దిగుబడి కోసం రైతు నేస్తం కార్యక్రమం రైతులకు ఉపయోగపడుతుందని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం 15వ ధార వాహిక కార్యక్రమానికి అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆర్ శ్రీనివాస్ రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వరి పంటలో స్వల్పకాలిక రకాల సాగు, ముఖ్యమైన పంటల్లో కలుపు యాజమాన్యంపై రాష్ట్ర స్థాయి శాస్త్రవేత్తల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమములో సహాయ వ్యవసాయ సంచాలకుడు మిలింద్ కుమార్, వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, డివిజనల్ స్థాయి వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

రిజిస్ట్రీ సం. డీ.ఎల్.- 33004/99 | రిజిస్టర్ నం. డి.ఎల్ -33004/99

భారత का राजपत्र

భారత రాజపత్రం

సీ.పీ.-డీ.ఎల్.-అ.-15062024-254732
సిజి-డిఎల్-ఇ 15062024-254732
అసాధారణ
విశేష పత్రం
భాగ II—ఖణ్డ 3—ఉప-ఖణ్డ (ii)
పార్ట్ II – సెక్షన్ 3 – సబ్ సెక్షన్ (ii)
प्राधिकार से प्रकाशित
అధికారిక ప్రకటన

सं. 2175] नई दिल्ली, बृहस्पतिवार, जून 13, 2024/ज्येष्ठ 23, 1946
నం. 2175) న్యూ ఢిల్లీ, గురువారం, జూన్ 13, 2024/జ్యేష్ఠ 23, 1946

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
ప్రకటన
న్యూ ఢిల్లీ, 13 జూన్, 2024

S.O.2282(E)–జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3Aలోని సబ్–సెక్షన్ (1) (ఇక మీదట సదరు చట్టంగానిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారాల్ని వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో (నిజామాబాద్ రోడ్డు, కోరుట్ల, తెలంగాణ–505326) తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ. 69.300 నుండి కి.మీ. 86.040 వరకు భూమి విస్తరణలో ఎన్‌హెచ్ 63 యొక్క నిర్మాణం (వెదల్పు చేయుట/ పేవ్డ్ షోల్డర్‌తో రెండు లేన్లు/ ఫోర్ లేనింగ్ మొ.వి) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజోపయోగార్థము కావలసియున్నదని సంతృప్తి చెందిన తరువాత సదరు భూమిని సేకరించాలనే ఉద్దేశాన్ని ఇందుమూలముగా ప్రకటిస్తోంది.

పేర్కొన్న భూమిపై ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా, అధికారిక గెజిట్‌లో ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు సదరు చట్టంలోని సెక్షన్ 3సిలోని సబ్–సెక్షన్(1) క్రింద పైన తెలిపిన ఉద్దేశానికి సదరు భూమి వినియోగానికి అభ్యంతరాన్ని తెలపవచ్చును.

అట్టి ప్రతి అభ్యంతరాన్ని సమర్థ ప్రాధికారి అనగా రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ మరియు భూ సేకరణ కొరకు సమర్థ ప్రాధికారి (CALA) NHAI, కోరుట్ల జగిత్యాల జిల్లా, తెలంగాణ వారికి వ్రాతపూర్వకముగా దానికి గల కారణాలు తెలియజేయవలెను మరియు సమర్థ ప్రాధికారి అభ్యంతరము తెలిపే వ్యక్తికి స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా తెలియజేసేందుకు అవకాశం కల్పిస్తారు మరియు అట్టి అభ్యంతరాలు విచారించిన తరువాత మరియు సమర్థ ప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తరువాత అభ్యంతరాలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్వు జారీ చేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్–సెక్షన్ (2) క్రింద సమర్థ ప్రాధికారిచే ఇవ్వబడే ఏ ఉత్తర్వు అయినా తుదిగా వుంటుంది. ఈ ప్రకటన పరిధిలో కవర్ చేయబడే భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు సమర్థ ప్రాధికారి యొక్క పైన తెలిపిన కార్యాలయంలో లభిస్తాయి మరియు ఆసక్తిగల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ. 55 నుండి కి.మీ. 69.25 వరకు (RJX9+Q73 నిజామాబాద్ రోడ్డు, ఎన్ఆర్ఎస్‌పి క్యాంప్, మెట్‌పల్లి, తెలంగాణ–505325) భూమి విస్తీర్ణముతో ఎన్‌హెచ్–63లో ఉన్న కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించవలసిన భూమి సంక్షిప్త వివరణ.

ఇంగ్లీష్ మరియు హిందీలో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి | తెలుగులో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి

జిల్లా: జగిత్యాల
పబ్లికేషన్ తేదీ: 13-06-2024
[F. No. NHAI/PIU/MNCL/AJM/2022/3a-01/3A2]
అభయ్ జైన్, డిప్యూటీ సెక్రటరీ
https://egazette.gov.in/
https://morth.gov.in/
https://bhoomirashi.gov.in/auth/rewamp/showfile.cshtml?TAD=bGFlVGlnYzWVD0X2ZpbGVz&fk=bm90eWZpY2F0eW9uX2lk&fkid=Njg1MjE=&EncHid=964555177
రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్,
మరియు సమర్థ ప్రాధికారి భూ సేకరణ, (CALA), NHAI, కోరుట్ల (ఎన్‌హెచ్–63)

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ (ఒక రోజు మాత్రమే)
తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
వైజయంతి 70 ఎంఎం ఎ/సి - నాచారం
సాయిరంగ70 ఎంఎం ఎ/సి - మియాపూర్
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
ASIAN శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
ఎంక్యూబ్ - అత్తాపూర్
ఏషియన్‌రాధిక - కాప్రా
జెపి ఎ/సి - చందానగర్
షా కాంప్లెక్స్ - చింతల్
సినీమార్ - ఆర్.సి.పురం
ఎం.జె.ఆర్ - నారపల్లి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనిఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్టస్‌మాల్ - కూకట్‌పల్లి (4D)(తెలుగు)
PVR గలేరియా - పంజాగుట్ట
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
PVR ఎర్రమంజిల్ (4D)(తెలుగు)
PVR పీవిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టిజ్ ప్లెమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్ఇ ఎ/సి - మల్లాపూర్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ
మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - బిడిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX పత్రనెక్స్ మాల్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
AMR ఎఎంఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
TIVOLI టివోలి ఎ/సి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
అంజలి 70 ఎంఎం ఏ/సి- సికింద్రాబాద్
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
మెగా 70 ఎంఎం ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
రాజధాని డీలక్స్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
సినీటౌన్ ఇంద్రనాగేంద్ర-కర్మన్‌ఘాట్
విజేత 70 ఎంఎం ఏ/సి- బోరబండ
సాయిరాం 70 ఎంఎం ఏ/సి- మల్కాజిగిరి
SVC ఈశ్వర్ 70 ఎంఎం ఏ/సి- అత్తాపూర్
SVC సంగీత 70 ఎంఎం ఏ/సి- ఆర్.సి.పురం
శ్రీరాములు 70 ఎంఎం ఏ/సి- మూసాపేట
శివశక్తి 70 ఎంఎం ఏ/సి- కాప్రా
SVC లక్ష్మి 70 ఎంఎం ఏ/సి- కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎంఎం ఏ/సి- బాలాపూర్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
సంపూర్ణ 70 ఎంఎం ఏ/సి- వనస్థలిపురం
సన్షైన్‌సన్‌షైన్- ఖైరతాబాద్
స్వప్న 70 ఎంఎం ఏ/సి- కాటేదాన్
సాయిపూజ 70 ఎంఎం ఏ/సి- సూరారం
రంగ 70 ఎంఎం ఏ/సి- జీడిమెట్ల
బిఆర్ హైటెక్ 70 ఎంఎం ఏ/సి- మాదాపూర్
లక్ష్మీకళా -మూసాపేట్
విఎల్ఎస్ శ్రీదేవి 70 ఎంఎం ఏ/సి- చిలకలగూడ
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఏ/సి- ఉప్పల్
శ్రీలక్ష్మీ కళామందిర్ 70 ఎంఎం ఏ/సి- అల్వాల్
శ్రీప్రేమ 70 ఎంఎం ఏ/సి- తుక్కుగూడ
తాక్కూరి 70 ఎంఎం ఏ/సి- ఇసిఐఎల్
శ్రీకృష్ణ 70 ఎంఎం ఏ/సి- అలియాబాద్
శివరంజిని 70 ఎంఎం ఏ/సి- ఇన్నాపూర్
వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి- తూప్రాన్
వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి- గుమ్మడిదల
సంతోష్ 70 ఎంఎం ఏ/సి- ఇబ్రహీంపట్నం
హిందీ వెర్షన్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 ఎంఎం ఏ/సి-అబిడ్స్
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
అపర్ణ సనీమాస్-నల్లగండ్ల
తమిళ్ వెర్షన్
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
ఏషియన్‌రాధిక - కాప్రా
మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS LLP

తగ్గించబడిన టికెట్ ధరలతో చూసి ఆనందించండి :
సింగిల్ స్క్రీన్స్ : 175/-,110/-, 50/-, మల్టిప్లెక్స్ : 295/- 350/-
UNANIMOUS EPIC BLOCKBUSTER

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తారకరామ 70 - కాచిగూడ(2డి తెలుగు) 10.45,2.15,5.45,9.15
మెగా 70 ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
ప్రశాంత్ - సికింద్రాబాద్
మహాలక్ష్మి 70 కాంప్లెక్స్ - కొత్తపేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
11.00,2.15,2.30,6.15,9.20,9.30
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్
సాయిరంగ - మియాపూర్
విజేత ఎ/సి - బోరబండ
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
వైజయంతి - నాచారం
సూపర్ ఎ/సి - బాలాపూర్
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం
అలంకార్ - లంగర్‌హౌస్
సాయిపూజ ఎ/సి - సూరారం
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్
శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
తాక్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్
11.15,2.30,6.00,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
MRR సాయిరాం - పోచంపల్లి
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
శ్రీకృష్ణ ఎ/సి - హాలియాబాద్
వెంకటసాయి ఎ/సి - కీసర
రాఘవేంద్ర - బీబీనగర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
వెంకటేశ్వర - గుమ్మడిదల
సెన్సేషన్ - ఖైరతాబాద్ (3డి హిందీ)11.00,2.30,6.30,10.00
రామకృష్ణ 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ (3డి హిందీ)

3డి తెలుగు వెర్షన్
కోణార్క్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
జగదాంబ - ఘట్‌కేసర్
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
సెన్సేషన్ సినిమాస్ - ఖైరతాబాద్
తెలుగు 3డి: 11.00,2.30,6.00,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ - అత్తాపూర్
సర్కస్ 70 ఎ/సి - అల్వాల్

AMB ఎఎంబి - గచ్చిబౌలి 7.40,8.00 8.05,8.15,8.35,11.15,11.35,11.45,2.50,3.05,3.20,3.25, 6.25, 6.45,6.55,10.00,10.15,10.20,10.35 (హిందీ 3డి)